
పూజలు చేస్తున్న దళితరత్న అవార్డు గ్రహీత మాణిక్‌రావు


కిషన్‌గంజ్ బోనాల వేడుకల్లో బజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌ఆర్.లక్ష్మణ్‌రావు

బోనం..వైభవం

అబిడ్స్: బోనాల వేడుకలు అంబరాన్నంటాయి. గోషామహల్, మహరాజ్ గంజ్, చాక్నవాడి, చందన్ వాడి తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపులు, ఘటాల ఊరేగింపులు పెద్ద ఎత్తున నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్, ఆల పురుషోత్తమ్‌రావు, బీజేపీ నాయకుడు గొడుగు శ్రీనివాస్‌యాదవ్, రఘునందన్‌యాదవ్, కార్పొరేటర్ లాల్‌సింగ్, దళితరత్న అవార్డు గ్రహీత మాణిక్‌రావు పాల్గొని పూజలు చేశారు.


మహారాజ్‌గంజ్ ఘటాల ఊరేగింపులో బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్


ఫలహారం బండ్ల ఊరేగింపులో ఆల పురుషోత్తమ్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, లాల్‌సింగ్

అమ్మవార్లకు సల్లకుండ సమర్పణ



నాంపల్లి: ఏడు గుళ్ల పోచమ్మ ఆలయంలో బోనాల సందడి ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా అమ్మవార్లకు మొదటి రోజు నీళ్ల బోనం సమర్పించారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని ఏడుగుళ్ల మందిరం నుంచి పబ్లిక్‌గార్డెన్స్‌లోని బంగారు మైసమ్మ ఆలయం వరకు సల్లకుండను ఊరేగింపుగా తీసుకెళ్లారు. బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అదే విధంగా బజార్‌ఘాట్‌లోని ముత్యాలమ్మ ఆలయం నుంచి కూడా సల్లకుండను తీసుకెళ్లి బంగారు మైసమ్మకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జెట్టి గోపాల్, లక్ష్మణ్, గోవింద్ నాయక్, బి.నరేందర్ పాల్గొన్నారు.

నేడు విజయవాడ నుంచి పాతబస్తీకి పట్టు వస్త్రాలు


విజయవాడలో బంగారు బోనంతో పాటు అమ్మవారి ఘటం ఊరేగింపు (ఫైల్)

చార్మినార్: విజయవాడలో తెలంగాణ ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు 15 ఏళ్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఈ బోనాల ఉత్సవాలు రెండు తెలుగా రాష్ట్రాల నడుమ స్నేహ సంబంధాలను మరింత మెరుగు పరుస్తున్నాయి. తెలంగాణ భక్తులు ఆంధ్రలో బోనాల ఉత్సవాలు నిర్వహించినట్లే.. విజయవాడ కనక దుర్గమ్మ తల్లి దేవస్థానం తరపున అధికారికంగా పాతబస్తీలోని ప్రధాన ఆలయాలకు పట్టు వస్త్రాలు, అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు, చలివిడి తీసుకొచ్చి సమర్పిచడం ఆనవాయితీగా మారింది.

నేడు పట్టు వస్త్రాల సమర్పణ..

విజయవాడ కనక దుర్గమ్మ దేవస్థానం తరపున అధికారికంగా పాతబస్తీలోని ప్రధాన ఆలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి 2018లో శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ సంప్రదాయం కొనసాగుతోంది. విజయవాడ నుంచి వచ్చే వీరికి ఇక్కడి ఊరేగింపు కమిటీ ప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరిస్తారు. వారందరికీ ఇక్కడి కమిటీ ప్రతినిధులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారు. ఈ నెల 26న దుర్గ గుడి ఈఓతో పాటు వేద పండితులు విజయవాడ నుంచి పాతబస్తీకి వచ్చి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు విజయవాడ కనక దుర్గమ్మ తల్లి వారధిగా నిలిచిందని భక్తులు అంటున్నారు.

బాధితులను ఆదుకుంటాం: కోదండరెడ్డి


బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి

జియాగూడ: జియాగూడ వెంకటేశ్వర నగర్ ఫర్నీచర్ కార్ఖానాలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతిచెందిన, బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి అన్నారు. ఆయన ఘటన స్థలాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు. కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ఉస్మాన్‌అలీ, జియాగూడ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినోద్‌చొగ్లేల ఆధ్వర్యంలో పలువురు బాధితులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఆర్‌ఎంఓ డాక్టర్ మహ్మద్ రఫీని కలిసి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి పీఏ అయోధ్య రెడ్డితో ఫోన్లో మాట్లాడి అన్నివిధాల ఆదుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. వీరితో పాటు జియాగూడ అధ్యక్షుడు దర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నవీన్, సహ కార్యదర్శి మహేష్‌బాబు, మహిళా నాయకురాలు నర్మద, వనిత, పీయూష్, సంతోష్ ఉన్నారు.

ఘటన ప్రాంతాన్ని సందర్శించిన ఏవీ.రంగనాథ్..

ఎలాంటి అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయకపోవడం వల్లే భారీ అగ్నిప్రమాదం సంభవించి ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని క్రైమ్ అండ్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ అదనపు కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. గురువారం వెంకటేశ్వరనగర్‌లో అగ్నిప్రమాద స్థలాన్ని సందర్శించి విచారించారు.

మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు..

అగ్నిప్రమాదంలో శ్రీనివాస్, అతని కూతురు శివప్రియ మృతిచెందిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది రామారావు ఇమ్మనేని తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు మానవ హక్కుల కమిషన్ తెలిపింది. ప్రతివాదులుగా సిటీ పోలీస్, జీహెచ్‌ఎంసీ కమిషనర్లను పేర్కొనడం జరిగింది. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం కోరడం జరిగిందని తెలిపారు.

అగ్నిప్రమాదానికి కారకుడైన కార్ఖానా యజమాని అరెస్ట్

జియాగూడలో భారీ అగ్ని ప్రమాదానికి కారకుడైన తిరుపతి ఫర్నీచర్ యజమాని ధనుంజయ అగర్వాల్‌ను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. కుల్సుంపుర ఇన్‌స్పెక్టర్ రామస్వామి మాట్లాడుతూ..వెంకటేశ్వరనగర్‌లో కొనసాగుతున్న ఫర్నీచర్ షాపులో భారీగా అగ్ని ప్రమాదం జరిగిందని, అందుకు బాధ్యుడైన ధనుంజయ్ అగర్వాల్ తప్పించుకుని తిరుగుతున్నారని, విశ్వసనీయ సమాచారం మేరకు నాంపల్లిలో ఉన్నట్లు తెలుసుకుని, వెళ్లి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

రియల్ స్టార్ అవార్డుల ప్రదానం



నాంపల్లి: వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురు లబ్ధ ప్రతిష్టులకు రియల్ స్టార్ అవార్డులను ప్రదానం చేశారు. యనమల డెవలపర్స్ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో రియల్ స్టార్ అవార్డుల ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సాహితీవేత్త చొక్కాపు వెంకటరమణ హాజరై అవార్డులను అందజేసి ప్రసంగించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ లక్ష్మీపురం వేణుగోపాల్, సింగిరెడ్డి నిరంజన్, సంస్థ అధినేత యనమల రాజు, యనమల సిరి, వాణి, గాయత్రి, సంధ్య, సునీల్ పాల్గొన్నారు

ఆకట్టుకున్న 'ఐ ఏట్ ఇండియా'

గన్‌ఫౌండ్రీ: ప్రముఖ నాటకరంగ సంస్థ రసరంజని ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో ప్రదర్శించిన 'ఐ ఏట్ ఇండియా' నాటకం ఆహుతులను ఆలోచింప చేసింది. 78 ఏళ్ల స్వతంత్ర దేశంలో స్థితిగతులు, ఓ కడుపుమండిన పేదవాడు ఓటు అడగడానికి వచ్చిన నాయకుడికి తన జీవితాన్ని వివరించిన తీరు ప్రేక్షకులను కట్టిపడేసింది. డాక్టర్ ఎం.ఎస్.చౌదరి రచించి దర్శకత్వం వహించిన ఈ నాటకం ఎంతో బాగుందని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రసరంజని కార్యవర్గ సభ్యులు, నాటకప్రియు పాల్గొన్నారు.




మీరాలంమండి ఆలయం వద్ద బంగారు బోనంకు స్వాగతం పలుకుతున్న గాజుల అంజయ్య, మధుసూదన్ యాదవ్


దత్తాత్రేయ ఆలయంలో బంగారు బోనంతో పూజలు నిర్వహిస్తున్న రాకేష్ తివారి తదితరులు


హరిబౌలి బంగారు మైసమ్మ అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తున్న ప్రతినిధులు

సింహవాహినికి బంగారు బోనం

- మీరాలంమండి నుంచి బయలుదేరిన బోనాల ఊరేగింపు
- ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో బోనాల జాతర
- సప్త మాతృకలకు సప్త బంగారు బోనంలో చివరి పూజ

చార్మినార్: సప్త మాతృకలకు సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగంగా గురువారం లాల్‌దర్వాజాలోని సింహవాహిని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో భక్తులు బంగారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో సప్త మాతృకల సప్త బంగారు బోనంలో చివరిగా గురువారం లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. పాతబస్తీ మీరాలంమండి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వైభవంగా బోనాల ఊరేగింపు లాల్‌దర్వాజాకు చేరుకుంది. సప్త మాతృకల సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగంగా చివరి బంగారు బోనాన్ని గురువారం లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఊరేగింపు కమిటీ మాజీ చైర్మన్ రాకేష్ తివారి, ఉపాధ్యక్షులు మధుసూదన్ యాదవ్, అనంతోజ్ హన్స్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


వేద పండితుని ఆశీర్వాదం పొందుతున్న మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్

ఈసారి హరిబౌలి బంగారు మైసమ్మకు సైతం బంగారు బోనం..

అలాగే ఈసారి సిల్వర్ జూబ్లీ బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్న హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయ అమ్మవారికి సైతం బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించారు. హరిబౌలిలోని మాతేశ్వరి పోచమ్మ మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం బంగారు మైసమ్మ ఆలయానికి సామూహిక ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి బంగారు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్ గౌడ్, అనంతోజ్ రాజేష్, బుల్లెట్ శ్రీధర్‌లతో పాటు దినేష్ తదితరులు పాల్గొన్నారు. దీంతో ఈ ఏడాది సప్త మాతృకల సప్త బంగారు బోనం కార్యక్రమం ముగిసిందని కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు.

నియామకం


గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్: అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గోషామహల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ యాదవ మహాసభ జాతీయ అధ్యక్షుడు కె.సెల్వం యాదవ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..నగరంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో యాదవుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కోట మైసమ్మ మాతేశ్వరి అమ్మవారికి మహాభిషేకం


చార్మినార్: కోట్లా ఆలిజాలోని కోట మైసమ్మ ఆలయ అమ్మవారు భక్తుల పాలిట కొంగు బంగారంగా పిలువబడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోనే మూడంతస్తుల్లో ఉన్న ఏకైక మందిరం కోట మైసమ్మ అమ్మవారు. బోనాల జాతర ఉత్సవాల సందర్భంగా ప్రతి అంతస్తులో కోటమైసమ్మ వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుంది. ఈసారి బోనాల జాతర ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాయకోటి బాబురాజా తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 6.01 గంటలకు మాతేశ్వరి మహాభిషేకం, 10 గంటలకు ధ్వజారోహన, శిఖర పూజలతో ఈసారి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు.

15 ఏళ్లలోపు పిల్లలకు 'జేఈ' టీకా తప్పనిసరి



అబిడ్స్: 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు జేఈ టీకా తప్పనిసరి అని కార్వాన్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం కార్వాన్‌లోని పలు ప్రాంతాల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది పలు ప్రాంతాల్లో పర్యటించారు. అవగాహన కలిగిస్తూ పిల్లలకు మెదడువాపు టీకాను వేశారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మదర్సాల్లో కూడా మెదడువాపు టీకాలు వేస్తామని ఆయన తెలిపారు.

సన్మానం


ఏజీపీ వెంకట రమణయాదవ్‌ను సన్మానిస్తున్న జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి

యాకుత్‌పురా: సిటీ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితులైన సీనియర్ న్యాయవాది ఎం.వెంకట రమణయాదవ్‌ను గురువారం పురానీహవేలీలోని కోర్టులో తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జేఏసీ నాయకులు జైపాల్ రెడ్డి, కొంతం గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బోనం సమర్పించిన సిటీ కాలేజీ విద్యార్థులు



చాంద్రాయణగుట్ట: సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా గురువారం సిటీ కళాశాల విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఏటా సిటీ కళాశాల నుంచి విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలతో తలపై బోనాలు ఎత్తుకొని లాల్‌దర్వాజా వరకు ఊరేగింపుగా రావడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కళాశాల ఏబీవీపీ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమక్షంలో ఈ బోనాల ఊరేగింపు ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగింది.

కేవీఎస్ రీజనల్ అథ్లెటిక్స్ ప్రారంభం

సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ఆధ్వర్యంలోని 3 రోజుల కేవీఎస్ రీజనల్ అథ్లెటిక్ ఈవెంట్–2024 గురువారం ఘనంగా ప్రారంభమైంది. అండర్ 14, 17, 19 బాలుర, బాలికల విభాగాల్లో జరగనున్న ఈ క్రీడా పోటీలు గోల్కొండ సుబేదార్ మఖాన్ సింగ్ అథ్లెటిక్స్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ జలన్ పీ.ఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటి రోజు పోటీల్లో భాగంగా షాట్‌పుట్, హై జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల రేసులను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నెం.1 గోల్కొండ ప్రిన్సిపాల్ సురేష్ కటోచ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మకు బంగారు కానుకలు


అమ్మవారికి బంగారు కిరీటం, కవచం, చీరను తీసుకొస్తున్న దాతలు

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా మేకలబండ నల్లపోచమ్మ అమ్మవారికి భక్తుడు తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. తుడి సుభాష్, తుడి ప్రవీణ్ దంపతులు అమ్మవారికి బంగారు కిరీటం, కవచం, చీరను సమర్పించారు. అమ్మవారి మహత్యం తెలుసుకున్న వారు ఆభరణాలను చేయించి గురువారం లాల్‌దర్వాజా కోట మైసమ్మ ఆలయం నుంచి నల్లపోచమ్మ ఆలయం వరకు ఆలయ కమిటీ అధ్యక్షుడు పొన్న వెంకటరమణ పర్యవేక్షణలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. శుక్రవారం ఈ ఆభరణాలను అమ్మవారికి సమర్పించనున్నారు.

రైతు సంక్షేమమే బీజేపీ లక్ష్యం


దేవర శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ: రైతుల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని బీజేపీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షుడు రావుల మాణిక్‌ప్రభు అన్నారు. బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులైన దేవర శ్రీనివాస్‌ను గురువారం గుడిమల్కాపూర్‌లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతు ద్రోహి అని అన్నారు. రైతుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ప్రయోజనాల కోసమే పని చేస్తుందని ఆరోపించారు. కిసాన్‌మోర్చా గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్క కృష్ణగుప్తా, నాయకులు గిరిధర్, రామ్, గోదా లక్ష్మీకాంత్‌యాదవ్, రాజేష్ ముదిరాజ్ తదితరులున్నారు.

మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



గౌలిపురా: గౌలిపురాలోని మహంకాళి మాతేశ్వరి భరత మాత ఆలయం, కోట మైసమ్మ ఆలయంలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేసి సత్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు బి.వై.శ్రీకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

గౌలిపురాలో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం



గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగేశ్వర్‌రావును నియమించారు. ముఖ్యఅతిథులుగా హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి వీఎస్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.ఎం.నరసింహా స్వామి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రమేశ్, దయానంద్, నర్సింగ్ రావు, రవి మాదిగ, సత్యనారాయణ, ఆదర్ల మహేశ్ పాల్గొన్నారు.

పవర్ బోర్ పనులు ప్రారంభం



చాంద్రాయణగుట్ట: పాతబస్తీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ ఓబీసీ సెల్ నగర ఉపాధ్యక్షుడు కాశమోని శ్యాంరావు ముదిరాజ్ అన్నారు. నల్లవాగులోని హిందూ శ్మశాన వాటికలో పవర్ బోర్ పనులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..హిందూ శ్మశాన వాటికలో నెలకొన్న సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ఈఈ సలావుద్దీన్, డిప్యూటీ ఈఈ సందీప్ కుమార్, ఏఈ కుమార్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. భాగ్యనగర్ బ్యాగరీ సంఘం నల్లవాగు అధ్యక్షుడు పేరోజీ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కోటకు పోటెత్తిన భక్తులు

భక్తిశ్రద్ధలతో జగదాంబిక మహంకాళికి ఆరో బోనం పూజ


బోనం కుండలతో శివసత్తులు

గోల్కొండ: గోల్కొండ కోటకు భక్తులు పోటెత్తారు. జగదాంబిక మహంకాళి అమ్మవారికి గురువారం ఆషాఢ మాసం ఆరో బోనం పూజ నిర్వహించారు. నగీనాబాగ్ ఎగువ భాగంలో గల నాగదేవత పుట్ట వద్ద భక్తులు పెద్ద ఎత్తున కూడి నాగదేవతకు పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో వచ్చిన భక్తులతో నగీనాబాగ్, రాణిమహల్ పరిసరాలు పూర్తిగా నిండిపోయాయి. లంగర్‌హౌస్, రామ్‌దేవ్‌గూడ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి సమర్పించేందుకు తొట్టెలు బాజా బజంత్రీలతో తెచ్చారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో కోట మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులుతో కలిసి బందోబస్తును పర్యవేక్షించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈ.శ్రీనివాసరాజు పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

దర్బార్ మైసమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ..

గోల్కొండ అమ్మవార్ల తరపున గురువారం కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించారు. జగదాంబిక మహంకాళి అమ్మవారి వృత్తిపని సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి, బీజేపీ టోలిచౌకీ డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌చారి, గోల్కొండ మహంకాళి ఆలయ పూజారి బి.సురేష్‌చారి, శివ, విజయ్, వినోద్, నవీన్, పోతరాజు అశోక్, శివరాజ్ తదితరులున్నారు.


దర్బార్ మైసమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న సాయిబాబాచారి తదితరులు

గోల్కొండ అమ్మవార్లకు..

కార్వాన్‌లోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి తరపున గురువారం గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవార్లకు పట్టు వస్త్రా లు సమర్పించారు. అసోసియేషన్ అధ్యక్షురాలు ముత్యాల దుర్గారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాతి, సలహాదారులు ఆర్.శాంతా, భాగ్య, కోశాధికారి భార్గవి, నామని రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


మహంకాళి అమ్మవారికి పూజలు


దుర్గాభవానీ హోమంలో చైర్మన్ కాంతా అరవింద్, చంటి బాబు


అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు